మంగవరంలో పర్యటించిన జడ్పీ సీఈవో

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని మంగవరం గ్రామంలో జడ్పీ సీఈవో పి. నారాయణమూర్తి పర్యటించారు. గ్రామం నుండి ఐవిఆర్ఎస్ కాల్స్ తక్కువ నమోదు కావడంతో గత నెలలో జిల్లా పంచాయతీ అధికారి గ్రామంలో పర్యటించారు. అలాగే ఐవిఆర్ఎస్ కాల్స్ తక్కువ రావడంతో జెడ్పి సీఈవో నారాయణమూర్తి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ జరుగుతున్నది లేనిది ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ వర్మ, వంగలపూడి రామారావు, గూటూరు రామ గోవిందు, కోనే కొండబాబు, పంచాయతీ కార్యదర్శులు వై. సత్యనారాయణ, కొండారావు తదితరులు పాల్గొన్నారు.

చౌడువాడకు విద్యుత్ వెలుగులు ఎప్పుడు...?

విశాలాంధ్ర - కే.కోటపాడు: మండలం చౌడువాడలో విద్యుత్తు ఉపకేంద్రం పనులు పూర్తయినా.. ప్రారంభించడానికి ముహూర్తం కుదరడం లేదు. ఎప్పుడెప్పుడు తమ గ్రామాలకు విద్యుత్ వెలుగులు వస్తాయా అంటూ 8 గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు ఇక్కడ ఉప కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులలో వోల్టేజ్ సమస్యలతో జనం సతమతమవుతున్నారు. తరచూ గృహోపకరణాలు మరమ్మతులకు గురవుతున్నాయి. 2019లోనే చౌడువాడలో ఉపకేంద్రం ఏర్పాటుకు రెండున్నర కోట్ల రూపాయలు మంజూరు చేసినా స్థల సమస్య కారణంగా వేరే ప్రాంతానికి ఉపకేంద్రం తరలిపోయింది.

2024లో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, చౌడువాడ సర్పంచ్ దాడి ఎరుకునాయుడు చొరవతో విద్యుత్ ఉన్నతాధికారులు రూ. 3.70 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం వెంటనే నిధులు కూడా విడుదల చేసింది. నిర్మాణ పనులు చక చకా జరిగిపోయాయి. ఈ ఉప కేంద్రానికి వెంకన్నపాలెం నుండి ప్రత్యేక లైను, ఫీడర్‌ను కూడా ఏర్పాటు చేశారు. విద్యుత్ కోతలు ఉండవని అధికారులు చెబుతున్నారు. ప్రారంభం మాత్రం జరగటం లేదు. ఉపకేంద్రం వెంటనే ప్రారంభించి తమ గ్రామాలకు నిరంతరంగా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని చౌడువాడ, గరుగుబిల్లి, మల్లం పాలెం, పాచిలవానిపాలెం, గుల్లేపల్లి, రాయపురాజుపేట, సీమనాపల్లి గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అమలాపురంలో హోంమంత్రి అనిత పర్యటన

విశాలాంధ్ర - నక్కపల్లి: అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం, అమలాపురం గ్రామంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. గ్రామస్తులు ఘన స్వాగతం పలుకుతూ అడుగడుగున హారతులతో మంత్రిని ఆహ్వానించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూలతో స్వాగతం పలికారు. గ్రామంలో కనకమహాలక్ష్మి అమ్మవారిని హెూం మంత్రి దర్శించుకున్నారు. అనంతరం "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ. 10 లక్షల నిధులతో నిర్మించబోయే ఆర్ అండ్ బి కల్వర్టుకు శంకుస్థాపన చేశారు. ప్రజలతో ముఖాముఖీ సమావేశంలో

పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని,వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వంలో ఫించను రూ.1000 పెంచేందుకు ఐదు సంవత్సరాలు పట్టిందని, ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం ఒక్కసారే రూ.1000 పెంచిందని చెప్పారు. ఎంతమంది పిల్లలు ఉన్నా, తల్లికి వందనం ఇచ్చామన్నారు. ఇప్పటికే రెండు గ్యాస్ సిలిండర్లు అందించాం అని గుర్తుచేశారు. అమలాపురం గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు తాము వేసినవేనని పేర్కొన్నారు. ఇల్లు లేని వారికి 3 సెంట్ల స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. రైతులందరికీ న్యాయం చేస్తామని, ఎలాంటి అపోహలు వద్దని స్పష్టం చేశారు. అమలాపురం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం అని మంత్రి అనిత అన్నారు.

కూటమి పాలన ఎలా ఉందమ్మా...

హోంమంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర - వి. మాడుగుల: కూటమి పాలన ఎలా ఉందని రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మాడుగుల మండలం తాటిపర్తి గిరిజన గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరుగుతుంది. అదే సమయంలో అటుగా పాడేరు వెళ్తున్న హోంమంత్రి వంగలపూడి అనిత డోర్ టు డోర్ తిరుగుతున్న పార్టీ కార్యకర్తలను చూసి వారిని పలకరించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ

పథకాలు అందుతున్నాయా లేవా అని ప్రశ్నిస్తూ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, రైతు భరోసా తదితరమైన వాటి గురించి తెలుసుకుంటూ ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణం సిద్ధమవుతుందని, అది మహిళలకు మాత్రమే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన మహిళలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

యూరియా అధికంగా వాడొద్దు

విశాలాంధ్ర - చోడవరం: యూరియా కొరత నేపథ్యంలో సరఫరా చేస్తామంటూనే వాడకం తగ్గించుకోవల్సిందిగా వ్యవసాయాధికారులు హెచ్చరిస్తున్నారు. దీనికి వారు పలు కారణాలు చెబుతున్నారు. పంట ఏపుగా పెరిగేందుకు యూరియాను అధికంగా వాడితే భూసారం తగ్గడంతో పాటు, భవిష్యత్తులో దిగుబడులు తగ్గి పెట్టుబడులు పెరుగుతాయని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. యూరియా నుంచి వెలువడే అమ్మోనియాతో వాతావరణ కాలుష్యం ఏర్పడుతుం దన్నారు.

రసాయినిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా సేంద్రియ ఎరువులపై దృష్టి పెట్టాలని వ్యవసాయ పరిశోధకులు సూచిస్తున్నారు.

నేడు శ్రీ యానాద్రమ్మ జాతర

విశాలాంధ్ర - యలమంచిలి: కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీ యానాద్రి అమ్మవారి జాతర మహోత్సవం ఈనెల 13వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు యానాద్రి యూత్ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. యలమంచిలి పట్టణంలో ఏఎస్ఆర్ కాలనీలో వెలిసిన శ్రీశ్రీశ్రీ యానాద్రమ్మ జాతర మహోత్సవం సాంప్రదాయ పద్ధతిలో పండగ చేసేందుకు యూత్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. యలమంచిలి పట్నంతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో ఆలయం వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. అమ్మవారిని దర్శించుకుని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా యానాద్రి యూత్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు తెలిపారు.

సత్యవరంలో రూ.15 కోట్లతో వ్యక్తి పరార్

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని సత్యవరం గ్రామానికి చెందిన పెదిరెడ్డి వెంకటేశ్వరరావు సుమారు రూ. 15 కోట్లు అప్పులు చేసి కుటుంబంతో సహా పరారయ్యాడు. అప్పులు ఇచ్చిన వారంతా కలిసి సత్యవరం గ్రామంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బాధితులు కలిగట్ల శ్రీను, ఎస్.కే.వి.పి.కృష్ణ వర్మ తదితరులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా చిన్నచిన్న చీటీలు వేసి, ఫైనాన్స్ వసూలు చేసుకుంటూ అందరి మన్ననలు పొందుతూ మంచివాడిగా పేరు తెచ్చుకున్న పెదిరెడ్డి వెంకటేశ్వరరావు సత్యవరం, మాసాహెబ్ పేట, మంగవరం, నామవరం, పెద రామభద్రపురం, పాల్తేరు, అన్నవరం, బొద్దవరం

తదితర గ్రామాలకు చెందిన సుమారు 200 మంది వద్ద సుమారు రూ. 15 కోట్లు వసూలు చేసి పరారైనట్లు తెలిపారు. అప్పుల రూపేణా వసూలు చేసిన సొమ్ముకు నెలకు వడ్డీ కచ్చితంగా చెల్లించే వారిని, అప్పులు తీసుకున్న సొమ్ముతో తునిలో బట్టల షాపు, బంగారం షాపు పెట్టారని తెలిపారు. అప్పులు ఇచ్చిన వాళ్లలో పిల్లల పెళ్లిళ్ల కోసం, ఇల్లు నిర్మాణం కోసం, వారి భవిష్యత్తు అవసరాల కోసం దాచుకున్న సొమ్మును అప్పుగా తీసుకున్నారని తెలిపారు. గత ఏడాది కాలం నుంచి వడ్డీకి తీసుకున్న వాళ్లకి వడ్డీలు చెల్లించడం లేదని తెలిపారు.

గత పది రోజులుగా కుటుంబమంతా కనిపించకుండా పోయారని, ఫోను చేస్తే కూడా సమాధానాలు లేవని బాధితులు వాపోయారు. వెంకటేశ్వరరావు పరారీ విషయమై రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లారు. బాధితులంతా కలిసి పాయకరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

26 నుండి గణేశ్ మండల దీక్షలు

విశాలాంధ్ర - చోడవరం: రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయంభు కారిసిద్ధి విఘ్నేశ్వరుని మండల దీక్షలు ఈనెల 26 నుండి ప్రారంభమవుతున్నట్లు ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతిరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్ధ మండల దీక్షలు ఆగస్టు 15 న, ఏకాదశ 11 రోజులు దీక్షలు ఆగస్టు 25న, నవరాత్రి దీక్షలు ఆగస్టు 27న ప్రారంభమవుతాయని తెలియజేశారు. తలచిన ప్రతి ప్రయత్నంలోనూ విజయాన్ని చేకూర్చే స్వామి మహిమలతో భక్తులు కార్యసిద్ధి గణపతిగా ప్రతి ఏడాది మొక్కులు తీర్చుకుంటారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొడమంచిలి



వెంకట్రావు, కార్యనిర్వహణాధికారి ఎస్.వి.వి సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర - అనకాపల్లి: స్థానిక రింగ్‌రోడ్డులో గల జనసేన పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థికంగా స్థిరపడేందుకు రిసోర్స్ అందరూ కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడు తున్న పథకాలను ప్రతి మహిళకు చేరే విధంగా కృషి చేయాలని, ముఖ్యంగా స్వయం ఉపాధి పనుల ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడేందుకు రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారని, ఈ కార్యక్రమాలలో భాగంగా డీజే లక్ష్మి అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మ కంగా నిర్వహి స్తున్నారని, డ్వాక్రా గ్రూపులలో ఉన్న మహిళలు తీసుకున్న రుణాన్ని చిన్న చిన్న మిషనరీల ద్వారా వ్యాపారాలు చేసి ఆర్థికంగా బలోపేతం అవ్వాలని, ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సోలార్ సూర్య

ఘర్ పథకంలో చేరాలని, ముందు ఆర్పీలు ఈ పథకంలో చేరి తద్వారా డ్వాక్రా గ్రూప్ సభ్యు లందరిని సోలార్ సూర్య ఘర్ స్కీములో చేరేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీ ఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, ఏపీ డివో సంతోష్, 80వ వార్డు డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ బిఎస్ఎంకె జోగి నాయుడు, 80వ డివిజన్ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బుద్ధ శ్రీనివాసరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ, దూలం గోపీనాథ్, మంగ ఈశ్వర్, చేబ్రోలు దుర్గాప్రసాద్, పోలారపు త్రినాథ్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

మృత్యుద్వారంగా శంకరం ఫ్లై ఓవర్ బ్రిడ్జ్

సీపీఐ నేత వైఎన్ భద్రం విమర్శ

విశాలాంధ్ర - అనకాపల్లి: అనకాపల్లి నుండి విజయనగరం వెళ్లే రోడ్డులో శంకరం వద్ద గేటు నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జికి ప్రహరీ కూలిపోయి ప్రయాణికులు పాలిట మృత్యు కూపంగా మారిపోయిందని సీపీఐ నేత వైఎన్ భద్రం విమర్శించారు. ఫ్లై ఓవర్‌పై నుండి అనకాపల్లి పట్టణంలోకి వచ్చే, వెళ్లే భారీ వాహనాలు, బస్సులు, వ్యాన్లు ఆటోలు, ద్విచక్ర వాహనాలు వేలాదిగా రాకపోకలు సాగిస్తాయని ఈ బ్రిడ్జిపై వీధి దీపాలను కూడా జీవీఎంసీ అధికారులు గానీ, ఆర్ అండ్ బి అధికారులు కానీ ఏర్పాటు చేయలేదని దీని కారణంగా రాత్రులు ప్రహరి కూలిపోయిన కారణంగా సుమారు 100 అడుగుల లోతులో వాహనాలు పడి భారీగా ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రహదారులకు, వంతెనల నిర్మాణాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని ప్రకటనలకే పరిమితమయ్యారని,

ఆచరణలో జరగడం లేదనేది ఈ వంతెనే నిదర్శనమని వివరించారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు వంతెన ఇరువైపులా ప్రహరీ గోడను పునర్నిర్మించి, వంతెనకు పడ్డ గుంతలను పూడ్చి వాహనదారుల, ప్రజల ప్రాణాలు కాపాడాలని, జివిఎంసి అధికారులు విద్యుత్ దీపాల ఏర్పాటు చేయాలని భద్రం డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజల తరఫున సిపిఐ పార్టీ ఆందోళన దిగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

శ్రీ ప్రకాష్‌లో గోఆధారిత ఉత్పత్తులపై రెండు రోజుల వర్క్‌షాప్

విశాలాంధ్ర - పాయకరావుపేట: స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల నందు డిపార్ట్మెంట్ అఫ్ జువాలజీ ఆధ్వర్యంలో గోఆధారిత ఉత్పత్తులపై రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. గోపూజతో ప్రారంభమైన ఈ వర్క్ షాప్ నందు

పంచగవ్య ఉత్పత్తులు, గోఆధారిత వ్యవసాయ పద్దతులు, ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా దంతమంజన్ , ధూప బత్తీలు, ప్రమిదలు, పేస్ ప్యాక్, హెయిర్ ఆయిల్, షాంపూ, సబ్బులు, దోమల నివారిణి తదితర 20 రకాల ఉత్పత్తులను తయారు చేసే విధానాన్ని శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శిక్షకులు క్షేత్ర గోసేవ సంయోజక్ ఆకుతోట రామారావు మాట్లాడుతూ గోవు మన సంస్కృతిలో పవిత్రమైనదని, అది మన జీవన శైలికి పునాదిగా నిలిచిందని, గోఆధారిత ఉత్పత్తుల ఉపయోగించడం వలన ఆరోగ్యంగా ఉంటామని, గోసంస్కృతిని ప్రోత్సహించవలసిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రాంత గో సేవ సంయోజక్ రాంజీ, ఆంధ్ర ప్రాంత గో సేవ సహా సంయోజక్ ఓలేటి నారాయణ కుమార్, స్పేసెస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎ. రామకృష్ణా రెడ్డి, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

విశాలాంధ్ర - పరవాడ: కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని ఏపీ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జి అన్నారు. మండలంలోని పెదముషిడివాడ, కన్నూరు గ్రామాల్లో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని కరపత్రాల రూపంలో ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏమైనా అభివృద్ధి జరిగిందంటే చంద్రబాబు నాయుడు హయాంలోనే తప్ప మరే ప్రభుత్వం చేయలేదన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గండి వంశీ, పైల జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, వియ్యపు చిన్న, కన్నూరు వెంకటరమణ, పైల వరలక్ష్మి, ఒమ్మి వెంకట్రావు, చింతకాయల ముత్యాలు, బంధం వెంకటరమణ, కోమటి వెంకటరమణ, నగిరెడ్డి చిన్నారావు, జనపాల రాము, పైల రామచంద్రరావు, పైల చినక్కు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కరణం ధర్మశ్రీని కలిసిన బొడ్డేడ లిల్లీ

విశాలాంధ్ర - మునగపాక: యలమంచిలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన సమన్వయకర్తగా నియమితులైన కరణం ధర్మశ్రీని మునగపాక మండల యువజన విభాగం అధ్యక్షుడు

బొడ్డేడ లిల్లీ శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

బకాయి జీతాలు చెల్లించకుంటే సమ్మె బాట

కొత్తూరు పంచాయతీ కార్మికులు

విశాలాంధ్ర - అనకాపల్లి: మండలంలో కొత్తూరు పంచాయతీ కార్మికులకు బకాయి పడ్డ మూడు నెలల జీతాలు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి సుభాష్‌కు పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఏఐటియుసి అనకాపల్లి జిల్లా గౌరవాధ్యక్షులు వై.ఎన్.భద్రం, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి యేసుదాసు పంచాయతీ కార్మికులతో కలిసి వినతిపత్రం అందించారు. మూడు నెలలుగా జీతాలు చెల్లించకుంటే కార్మిక కుటుంబాలు ఏం తిని బతుకుతాయని ప్రశ్నించారు. పెరిగిన జీతాలతో సహా బకాయి పడ్డ మూడు నెలల జీతాలు 15 రోజుల్లో చెల్లించాలని లేకుంటే విధులు బహిష్కరించి సమ్మెబాట పట్టవలస్తుందని వారు తేల్చి చెప్పేశారు. కార్మికులకు పీఎఫ్, ఈ.ఎస్.ఐ వంటి సదుపాయాలు కలుగజేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. జీతాలు చెల్లించకపోవడంతో అప్పులు దొరకక పస్తులు పడుకోవాల్సి వస్తుందని కార్మికులు వాపోయారు. సాధ్యమైనంత తొందరగా జీతాలు వచ్చే ఏర్పాటు చేస్తానని కార్యదర్శి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు కలిగొట్ల నాయుడు, మల్ల జోగారావు, కే సత్యనారాయణ, సిహెచ్ రమణ, జయలక్ష్మి, ఎస్ రత్నం, చేట్ల లక్ష్మి, చెవేటి నాగేశు, చేవ్వేటి నేస్తాలు, సమ్మింగి మంగ, అధిక సంఖ్యలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పిఎసిఎస్ త్రిసభ్య కమిటీని అభినందించిన గండి బాబ్జి

విశాలాంధ్ర- సబ్బవరం: మండలంలోని స్థానిక శ్రీ దుర్గాంబ పిఎసిఎస్ నూతనంగా ఎన్నికైన త్రిసభ్య కమిటీని మాజీ ఎమ్మెల్యే, పెందుర్తి టిడిపి ఇన్చార్జ్,ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి అభినందించారు. ఈ మేరకు పిఎసిఎస్ చైర్మన్ గండి దేముడు, డైరెక్టర్లు పల్లా తాతారావు, బొబ్బరి కన్నారావు, సీనియర్ నేతలు మొగలిపురంలో ఉన్న గండి బాబ్జి నివాసానికి వెళ్లి శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని గండి బాబ్జి పూలమాలలు వేసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన త్రీసభ్య కమిటీ వారు గండి బాబ్జికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గండి వంశీ దీప్, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గండి ముత్యాల

నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు భరిణికాన సాయినాథరావు, శాప్ డైరెక్టర్ పి.బి.వి.ఎస్.ఎన్ రాజు, తెదేపా నేతలు కోటాన అప్పారావు, గవర అప్పారావు, కోరాడ శ్రీనివాసరావు, దాసరి రమణ, రాజు, వడిసెల రమేష్, బలిరెడ్డి అప్పారావు, గేదల సత్యనారాయణ, గవర సత్యనారాయణ, లెక్కల అప్పలనాయుడు, సాలాపు సూరిబాబు, అంగడి నానాజీ, తమరాన బంగారు నాయుడు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన పిఎన్ఆర్

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని ఆర్.శివరామ పురం గ్రామానికి చెందిన దేవర చిలుక నాయుడు ఇటీవల విశాఖపట్నంలో జరిగిన బైక్ ప్రమాదంలో భార్యను కోల్పోయి ఇద్దరు ఆడపిల్లలతో తీవ్రంగా గాయపడి మంచాన పడ్డారు. రాష్ట్ర యాదవ సంఘం నాయకులు పల్లా నూకరాజు యాదవ్ పరామర్శించి కొంత కిరాణ సామాగ్రిని తన వంతు సాయంగా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు దేవర తాతాజీ పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి సర్కార్ పాలన

విశాలాంధ్ర-మునగపాక: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి సర్కార్ పాలన సాగిస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అన్నారు. మండలంలో నరేంద్రపురం గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్రి సాయికృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంవత్సరకాలంలో సుపరిపాలన అందించిందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్,అనకాపల్లి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు,రాష్ట్ర గవర కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు,మండల,గ్రామ నాయకులు టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

విశాలాంధ్ర-రాంబిల్లి: మండలంలో జరిగిన వేరువేరు ప్రమాద సంఘటనలలో ఒక బాలుడు, ఒక వ్యక్తి మృతి చెందినట్లు రాంబిల్లి ఎస్ఐ నాగేంద్ర తెలిపారు. ఈ ఘటనలపై ఆదివారం ఎస్సై నాగేంద్ర తెలిపిన వివరాల మేరకు మండలంలో వెంకటాపురం జంక్షన్ వద్ద శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుడల చార్విక్ అనే బాలుడును అచ్యుతాపురం జంక్షన్‌లో టిఎస్04యుసి3589 అనే లారీ వెనుక నుంచి ఢీకొట్టిన ఘటనలో గాయపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు బాలుడు తండ్రి, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారన్నారు.అదేవిధంగా ఆదివారం ఉదయం గం.9:30ల సమయంలో మండలంలో కొత్తూరు గ్రామానికి చెందిన ప్రైవేటు కంపెనీలో సూపర్ వైజర్ గా పనిచేస్తున్న పసుల సూరిబాబు(50) అనే వ్యక్తి శారదా నదిలో స్నానానికి దిగినప్పుడు ప్రమాదవశాత్తు మునిగిపోయి మరణించినట్లు తెలిపారు.ఈ ఘటనపై మృతుని భార్య పసుల సుధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విశాలాంధ్ర అనకాపల్లి
పేజి : 2
ఆదివారం 13, జూలై 2025

టిడిఆర్ బాండ్లను ఇళ్లు, భూములు పోయే నిర్వాసితులు ఐక్యంగా వ్యతిరేకించాలి

విశాలాంధ్ర-మునగపాక: రోడ్డు విస్తరణలో భూములు,ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులు టిడిఆర్ బాండ్లను ఐక్యంగా ఎదుర్కోవాలని విశాఖ జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు,78వ వార్డ్ కార్పొరేటర్ బి.గంగారాం పిలుపునిచ్చారు.మండల కేంద్రం మునగపాక లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న అనకాపల్లి- అచ్చుతాపురం నిర్వాసితుల 24 గంటల దీక్ష శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు.నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు నష్టపరిహారం అంటూ ఇస్తున్న టిడిఆర్ బాండ్లు చట్ట వ్యతిరేకం అన్నారు.కొంతమంది దళారీలు తమ పబ్బం గడుపుకునేందుకు ఈ బాండ్లను తెరపైకి తీసుకువచ్చారని అన్నారు.లేని భూమి ఉన్నట్లు చూపించి తమ జేబులు నింపుకోవడానికి చేసే మోసం టిడిఆర్లు అన్నారు.నాయకులు ఎన్నికలకు ముందు ఒక మాట అధికారంలోకి వచ్చిన మరొక మాట చెప్పి ప్రజలను మోసగిస్తున్నారని ఆరోపించారు.పల్లె ప్రాంతాలలో టీడీర్లు ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. 100 అడుగులు విస్తరణ పేరు చెప్పి 150 అడుగుల వారి ఆధీనంలో తెచ్చుకొని నిర్వాసితులను మోసగించేందుకు కుట్ర జరుగుతుందన్నారు.ఆసియా అభివృద్ధి బ్యాంకు అచ్యుతాపురం పరిశ్రమల పరిసర ప్రాంతాల అభివృద్ధికి రూ.347 కోట్లు కేటాయిస్తుందని 150 కోట్లు నిర్వాసితులకు ఇవ్వడం ప్రభుత్వానికి ఏపాటిదని ప్రశ్నించారు.నిర్వాసితులు ప్రతిఘటిస్తే సెంటు భూమి కూడా తీసుకోలేరని చెప్పారు. నిర్వాసితులకు పరిహారం చెల్లించే వరకు 14 గ్రామాల ప్రజలు ఐక్య పోరాటానికి సిద్ధపడాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం దీక్షలో పాల్గొన్న సీపీఎం నాయకులు, నిర్వాసి తులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు ఆర్ శంకర్రావు,నిర్వాసిత సంఘ కన్వీనర్ ఆర్ రాము,సిపిఎం నాయకులు ఎస్.బ్రహ్మాజీ,కర్రీ అప్పారావు,కె.రామ సదాశివరావు,ఎస్.కనుమ నాయుడు,నాగిరెడ్డి సత్యనారాయణ,కొండ్రపు సోమనాయుడు, పెంటకోట సత్యనారాయణ,కదారి అప్పారావు, కాండ్రేగుల బాబురావు,కాండ్రేగుల రామసూర అప్పారావు,నిర్వాసితుల సంఘ నాయకులు బొడ్డేడ సోమ సుందర్ రావు,పెంటకోట జగన్నాథం,ఎంవీఎస్ నారాయణ,టెక్కలి గంగు నాయుడు,తనకాల జగ్గారావు, పొలమరశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ది రిజిస్ట్రేషన్ బిల్లు- 2025 అమలుపై పునరాలోచన చేయాలి

విశాలాంధ్ర- సబ్బవరం: ది రిజిస్ట్రేషన్ బిల్లు 2025 అమలుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలచన చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజులేఖర్ల సంక్షేమ సంఘం, సబ్బవరం దస్తావేజులేఖర్ల జాయింట్ సెక్రటరీ శేఖర్ మంత్రి శ్రీనివాసరావు కోరారు. మండలంలోని గోటివాడ దరి ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన అనకాపల్లి జిల్లా దస్తావేజులేఖర్ల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం కోటవురట్ల, నర్సీపట్నం, నక్కపల్లి,ఎలమంచిలి, అనకాపల్లి,లంకెలపాలెం, సబ్బవరం, చోడవరం, కే కోటపాడు, మాడుగులు దస్తావేజులేఖర్ల సమక్షంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ది రిజిస్ట్రేషన్ బిల్లు 2025 అమలు చేస్తే దస్తావేజు లేఖర్ల జీవనోపాధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు తమ ఆస్తులకు సంబంధించిన దస్తావేజులు ఫిజికల్ డాక్యుమెంట్లు ఉంటేనే ప్రజలు ఆస్తులకు భద్రత కల్పించి కాపాడాలని కోరారు. ఈ బిల్లు అమలు అయితే ఆన్లైన్లో రిజిస్ట్రేషన్లు ఆన్లైన్లో డాక్యుమెంట్లు ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడంలో ఇబ్బందులు ఏర్పడుతుందని ఆయన ఆరోపించారు. అందువల్ల రిజిస్ట్రేషన్ బిల్లు 2025 అమలుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరొకసారి పునరా ఆలోచన చేసి రాష్ట్రంలోని దస్తావేజు లేఖర్ల జీవనోపాధికి ప్రభుత్వం తోడ్పడాలని కోరారు. అనంతరం గత పాలకవర్గాన్ని నూతన పాలకవర్గంగా ప్రకటించారు. ఈ సందర్భంగా సీనియర్ దస్తావేజులాఖరులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా దస్తావేజు లేఖర్ల సంకేమ సంఘం అధ్యక్షుడు చిదంబర స్వామి, ఉపాధ్యక్షులు శేషు, సెక్రటరీ గున్నాజీరావు, జాయింట్ సెక్రటరీ మురళీకృష్ణ, కోశాధికారి రామారావు పలు మండలాల దస్తావేజు లేఖరులు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా దుర్గమ్మకు ఆషాడ సారె

దప్పులు, గరగలతో ఊరేగింపు అడుగడుగునా స్వాగతించిన భవాని భక్తులు

విశాలాంధ్ర, పూసపాటిరేగ : అడుగడుగునా దప్పు వాయిద్యాలతో గరగల ఉత్సాహంతో ఉత్తరాంధ్ర భవాని నీల ఆషాడం సారి విజయ వాడ కనకదుర్గమ్మ కు వీధుల్లో ఊరేగిస్తూ అది భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. ఉత్తరాంధ్ర జిల్లాలు భవానిలో వారి కుటుంబాలతో పాటు అమ్మవారికి శనివారం ఉదయం అంగరంగ వైభవంగా సారిని సమర్పించారు. రోజు వచ్చే భక్తులకు ఆటంకం కలగకుండా నిర్ణీత సమయాన్ని కేటాయించి దుర్గాదేవి దేవాలయం ఈవో సీన నాయక్ అనేక ఏర్పాటు చేశారు. ప్రత్యేక మెట్ల మార్గంలో గరగల తో కూడిన ఊరేగింపు కొండపైకి చేర్చి మండపం పైన సమర్పించడానికి అవకాశం కల్పించినందుకు భవాని అందరూ తమ సంతోసాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర భవాని దీక్ష అధ్యక్షుడు పులప మల్లేష్ భవాని మాట్లాడుతూ సనాతన ధర్మంలో అంతరించిపోతున్న కొన్ని సంప్రదాయాలను మనమే రక్షించుకోవాలని సనాతన ధర్మాన్ని పునర్ నిర్మించడానికి ఉత్తరాంధ్ర భవానిలు కలిసి కట్టుగా పనిచేస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర గురుభవానిలు వారి కుటుంబ సభ్యులు పీఠాధిపతులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత, సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగి ఉండాలి

– పరవాడ డి.ఎస్.పి వి.విష్ణు స్వరూప్

విశాలాంధ్ర సబ్బవరం : సామాజిక అంశాలు, రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నిర్మూలన పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని పరవాడ డి. ఎస్. పి వి విష్ణు స్వరూప్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో శనివారం స్థానిక సబ్బవరం సిఐ రామచంద్రరావు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత,మాదకద్రవ్యాలు, సైబర్ నేరాల పై జరిగిన అవగాహన సదస్సు లో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు చెడు అలవాట్లకు లోనై వారి బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు, తద్వారా దేశం యువశక్తిని కోల్పోతుంది. ఇలాంటి పరిణామాలు అభివృద్ధిని సామాజిక భద్రతను దెబ్బతీస్తాయి. కావున ప్రతి ఒక్క విద్యార్థి యువత సామాజిక భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సమాజంలో మంచి చెడుల పట్ల స్పృహ ఉండాలని ప్రమాదాలను గుర్తించాలని కోరారు. అలాగే రోడ్డు భద్రతలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సింహాచలం, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంజె పురంలో సుపరిపాలనలో తొలిఅడుగు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: సీఎం చంద్రబాబు నాయుడు సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసి చూపిస్తున్నారని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ , యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు . శనివారం మండలంలో ఎంజె పురం గ్రామంలో ఐటీడీపి ఇంచార్జ్ పతివాడ చిన్నయ్యనాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమమునకు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కర్రి సాయి కృష్ణ , రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ , గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు , , మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు , మండల పార్టీ అధ్యక్షులు పీలా తులసీరామ్ , మామిడి శివ , కాండ్రేగుల అప్పారావు , దేశంశెట్టి వెంకటరమణ , మాజీ సర్పంచ్ కరెడ్ల ప్రకాష్ , పీలా కాసుబాబు , పుర్రె శ్రీనివాసరావు , వీసం నానాజీ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - యలమంచిలి: 33/11 కెవి పురుషోత్తపురం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి పిఎన్ఆర్ పేట ఫీడర్ లో లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం అనగా ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పులపర్తి, పిఎన్ఆర్ పేట, బయ్యవరం ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి అనేక సంక్షేమ పథకాలును ప్రజలకు వివరించే ఉద్దేశం లో భాగంగా సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంతో ప్రతి గ్రామంలోనూ ప్రతి గడపకు వెళ్లాలి అనే ఆదేశాలతో మండలంలోని పెద్ద మదిన గ్రామంలో గ్రామ టిడిపి నాయకులు నమ్మి శ్రీను ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు నమ్మి శ్రీను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను ప్రతి గడపకు వెళ్లి వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దేరు జలాశయ ఇరిగేషన్ డైరెక్టర్ కోన తలుపుల నాయుడు, చొప్ప రాము తదితరులు పాల్గొన్నారు